క్లుప్తంగా

పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి

రాయచోటి అర్బన్ : అకాల వర్షాలతో నష్టపోయిన జిల్లాలోని రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌కు విన్నవించారు. స్పందనలో ఆయన రైతు సంఘం, సీపీఐ నేతలతో కలసి కలెక్టర్‌ను కలిసి మాట్లాడారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో రైతులు అకాల వర్షాలతో పంటలను నష్టపోయారన్నారు. క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతులను గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలంటూ కోరారు. ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని ఆయన కలెక్టర్‌కు అందజేశారు.

క్రీడలు ఐక్యతకు సంకేతం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కొల్లం గంగిరెడ్డి, సీఐ విశ్వనాథ్ తదితరులు

రైల్వేకోడూరు : రాఘవరాజుపురంలోని మైదానంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ లీగ్ మ్యాచ్‌ను సోమవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఐక్యతకు సంకేతమని తెలిపారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఆర్.వి.రమణ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, సీఐ విశ్వనాథరెడ్డి, నిమ్మకాయల మోహన్‌రెడ్డి, బండారు మల్లి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై దృష్టి సారించండి

చిట్వేలి : పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్‌వాడీలు దృష్టిసారించాలని సీడీపీఓ రాజేశ్వరి సూచించారు. ఈసీసీఈ దినోత్సవం సందర్భంగా సోమవారం చిట్వేలిలోని కుమ్మరవీధి, మేధరవీధి అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య, సంరక్షణ పూర్తిగా అంగన్‌వాడీలదే అన్నారు. ఎక్కువ మంది పిల్లలు అంగన్‌వాడీలలో చేరే విధంగా కార్యక్రమాలు కృషి చేయాలని సూచించారు. అలాగే మండలంలో గ్రేడ్-1 సూపర్‌వైజర్ నిర్మల ఆధ్వర్యంలో నక్కలపల్లిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

పుల్లంపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు సోమవారం కంప్యూటర్లను ఆర్‌జేడీ వెంకటకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రంగనాథయ్య, తహసీల్దార్ నరసింహకుమార్, డిప్యూటీ డీఈఓ వరలక్ష్మి, కస్తూర్బా పాఠశాల ఎస్‌ఓ సుచరిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న న్యాయమూర్తి ప్రదీప్‌కుమార్

రాయచోటి టౌన్ : జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సర్వ హక్కులు కల్పించిన మొదటి దేశం మన భారతదేశమేనని కడప అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఫుల్ అడిషల్ చార్జ్ సెక్రటరీ. జిల్లా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎం.ప్రదీప్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అంతకు ముందుగా పర్యావరణంపై వ్యాసరచన పోటీలు నిర్వహించిన గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజనీరు జావిద్, జిల్లా ఫారెస్ట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

పెనగలూరు : మండల కేంద్రంలోని పెనగలూరులో వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బలిజ సంఘం వారు ఏర్పాటు చేసిన రథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా రథాన్ని సుందరంగా అలంకరించి వేణుగోపాల స్వామి, రుక్మిణీ, సత్యభామలను కొలువుదీర్చారు. రథాన్ని లాగేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మిగులు విద్యుత్ అందిద్దాం

రాజంపేట రూరల్ : విద్యుత్‌ను పొదుపుగా వాడి భవిష్యత్ తరాలకు మిగులు విద్యుత్‌ను అందిద్దామని విద్యుత్ శాఖ ఈఈ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక డివిజనల్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో సోమవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మిగులు విద్యుత్‌ను అందిద్దామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యుత్‌ను పొదుపుగా వాడుటకు తగు సూచనలు, సలహాలిచ్చారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఘనంగా పర్యావరణ దినోత్సవం
- పెద్ద ఎత్తున మొక్కలను నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు



రాజంపేట: సుండుపల్లె మండలంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మేడా తదితరులు



సిద్దవటం: మొక్కలు నాటుతున్న ఎంఈఓ శంకరయ్య, అటవీ అధికారులు

సుండుపల్లె(రాజంపేట) : మండలంలోని పెదినేనికాల్వ, పోలిమేరపల్లె పంచాయతీలో సోమవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి, నీరు పోశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లు ఉంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. విపరీతమైన ఎండలు పర్యావరణ కాలుష్యం వంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే చెట్ల పెంచడం ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ ఇస్మాయిల్, ఎంపీటీసీలు నసీం భాను, సోమశేఖర్‌రెడ్డి, సర్పంచులు షరీఫ్, సరోజానాయక్, నాయకులు ఆకుల శ్రీనివాస్, నేతి ఆంజినేయులు, రఫీక్, అమృతనాయుడు, పవన్‌రెడ్డి, మధునాయుడు, పీఎన్‌కాల్వ హరి, బెస్తపల్లె ఖాదర్, ఈఓఆర్డీ రామచంద్రారెడ్డి, డ్వామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల పంపిణీ

మండలంలోని పోలమేరపల్లె పంచాయతీలో వాటర్‌షెడ్ పథకం కింద ఉత్పాదక పెంపుదల కార్యక్రమం పీఎస్ఐ నిధులతో వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే మేడా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని తెలిపారు.

రాయచోటి అర్బన్ : రోజురోజుకు దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది అని రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులు సోమవారం ఎస్పీ కార్యాలయంలో నాటేందుకు అవసరమైన మొక్కలను డీఎస్పీ, ఎస్ఐలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, పరిరక్షించాలంటూ కోరారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్, వ్యవస్థాపక అధ్యక్షుడు పియస్ హరినాథరెడ్డి. క్లబ్‌సభ్యులు ఆర్.కె.కిషోర్, కిషోర్‌కుమార్‌రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో..

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డైట్ ఆవరణంలో అధ్యాపకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శివభాస్కర్, అధ్యాపకులు వై.సి.రెడ్డెప్పరెడ్డి, నాగేశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్రనేత రవీంద్రనాథరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఓబులరెడ్డి, డైట్ అధ్యాపకులు పాల్గొన్నారు.



రాజంపేట రూరల్ : మొక్కలు నాటుతున్న విద్యార్థులు



రాయచోటి అర్బన్: డీఎస్పీకి మొక్కలు అందజేస్తున్న దృశ్యం



ఒంటిమిట్ట: మొక్కలను నాటుతున్న అధికారులు

పర్యావరణ సమతుల్యతను కాపాడుదాం

రాజంపేట రూరల్ : పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుదామని పీడీ మేజర్ విజయభాస్కర్‌రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి కళాశాల ఆవరణాన్ని శుభ్రపరిచారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది ఎన్ఎస్ఎస్ అధికారి వెంకట నరసయ్య, ఎస్.మహబూబ్ బాషా, ఎన్.హెచ్ హనుమంతరావు, డాక్టర్ బి.ఆదినారాయణ, బి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం : పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిద్దవటం రేంజర్ ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సిద్దవటం రేంజర్ ఆధ్వర్యంలో సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ శంకరయ్య, హెచ్‌ఎం శ్రీరాములు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని నిర్మూలించాలంటే ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, బావితరాల వారికి మంచి పర్యావరణాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ కె. ఓబులేస్, ఎఫ్‌బీఓ రాజశేఖర్‌రెడ్డి, ఏబీఓ హైమావతి, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలత పంకజ్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే పచ్చని చెట్లును పెంచాల్సిన బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ఐసీఐసీఐ బ్యాంక్ డెవలమెంట్ ఆఫీసర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐక్యూ కోఆర్డినేటర్ బి.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఫరూక్ బాషా, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : ప్రతి ఒక్కరూ చెట్ల మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించి.. కాలుష్యాన్ని అరికట్టాలని ఒంటిమిట్ట అటవీ శాఖ రేంజ్ అధికారి ప్రసాద్, ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ అధికారి గురు ప్రభాకర్ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి ఒంటిమిట్ట అటవీ శాఖ రేంజ్ అధికారి ప్రసాద్, ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ అధికారి గురు ప్రభాకర్ చెట్ల మొక్కలను నాటారు.

రైతు బాంధవుడు సీఎం వైఎస్ జగన్



సిద్దవటం: పసుపు కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా, మార్క్‌ఫెడ్ అధికారులు తదితరులు

సిద్దవటం : పసుపు రైతులకు మద్దతు ధర కల్పించడమే కాకుండా కొనుగోలు కేంద్రాలు త్వరితగతిన ఏర్పాటు చేసి సీఎం జగన్ రైతుల బాంధవుడిగా నిలిచారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలతో పాటు రైతులు క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతో ఒక వైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పసుపు మద్దతు ధర ఒక క్వింటాలుకు రూ. 6,850 నిర్ణయించారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పసుపును కొనుగోలు చేయాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ విజయవాడ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, కడప డీఎం నరసింహారెడ్డి, డీసీఎంఎస్ ఇన్‌చార్జి రఘురామ్‌రెడ్డి, సెంటర్ ఇన్‌చార్జి క్రిష్ణచైతన్య, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దీపం లక్ష్మిదేవి, మాజీ చైర్మన్‌లు ఏకుల రాజేశ్వరిరెడ్డి, కె.వి. సుబ్బయ్య, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, గోపాలస్వామి, రాజశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, తుర్రా ప్రతాప్, నరసింహారెడ్డి, వావిల్ల శ్రీనివాసులరెడ్డి, ఎల్లారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె(రాజంపేట) : మత సామరస్యానికి ప్రతీక భారతదేశమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం సుండుపల్లె మండలం పెదినేనికాల్వ గ్రామం నాగారపమ్మ తిరునాల సందర్భంగా ముస్లిం మైనార్టీనేతలతో కలిసి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇస్మాయిల్, ఎంపీపీ రాజమ్మ, ఎంపీటీసీ నసీమా భాను, సింగల్‌విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామస్వామిరెడ్డి, మంత్రి శివారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రెహిమాన్ ఖాన్, సర్పంచ్ శ్రీనువాసులరెడ్డి, ఎంపీటీసీ సోమశేఖర్‌రెడ్డి తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి విద్యుత్ సమస్యలు

నందలూరు(రాజంపేట) : ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దృష్టికి నందలూరు విద్యుత్ సమస్యలను సోమవారం నాగిరెడ్డిపల్లె అర్బన్ వాసులు తీసుకెళ్లారు. రాజంపేటలో మేడా భవన్‌లో జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో భేటి అయ్యారు. ప్రధానంగా నాగిరెడ్డిపల్లె అర్బన్‌లోని గాంధీనగర్, కాలప్ప సర్కిల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. ఎక్కడ కరెంటు పోయినా నాగిరెడ్డిపల్లె, అరవపల్లె కరెంటు సరఫరా నిలిపివేస్తున్నారన్నారు. నాగిరెడ్డిపల్లె అర్బన్ ఏరియాకు ప్రత్యేకంగా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకుడు గంపా సుధాకర్, ఎన్ఆర్ఐ చలపతి, డిస్ ప్రసాద్, తాజ్‌సూపర్‌మార్కెట్ అధినేత అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ట



జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

ఒంటిమిట్ట : మండల పరిధిలోని కోనరాజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇరువురు నూతనంగా ప్రతిష్ఠించిన అభయాంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బండలాగుడు పోటీలను రాజంపేట ఎమ్మెల్యే మేడా ప్రారంభించి, ఆలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులతో చెట్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గెడ్డం జనార్దన్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్పొరేషన్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసుల రెడ్డి, మండలంలోని పలు సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

దళితుల తాగునీటి సమస్యను పరిష్కరించండి

రాయచోటి అర్బన్ : వీరబల్లి మండలం గడికోట గ్రామం సావిత్రమ్మకాలనీకి దళితులు గత కొన్నేళ్ళుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కాలనీలో 15 దళిత కుటుంబాల వారు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ దళితవాడల్లో మౌలిక వసతులు కల్పనలో పాలకులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. సావిత్రమ్మ కాలనీకి చెందిన 15 కుటుంబాలకు చెందిన ప్రజలుతోపాటు మూగజీవాలు సైతం తాగునీరందక అల్లాడుతున్నాయన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు శాశ్వత సాగు నీటి వసతిని కల్పించాలంటూ సరస్వతి కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ మేరకు కలెక్టర్ గిరీషా పీఎస్‌కు వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకురాలు మర్రి సుమిత్రమ్మ, ఎమ్మార్పీఎస్ నేత రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, కాలనీవాసులు పెంచలయ్య, వెంకటరమణ, శంకర్, జయలక్ష్మి, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొలెరో, ద్విచక్రవాహనం ఢీ

గాలివీడు : మండల పరిధి నూలివీడు గ్రామం సమీపంలో కోనంపేట – గాలివీడు ప్రధాన రహదారిలో సోమవారం బొలెరో ద్విచక్రవాహనం ఢీ కొనడంతో స్కూటరిస్టుకి కుడికాలు విరిగింది. వివరాలు ఇందుకూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు నూలివీడులో సొంత పనులు ముగించుకొని గాలివీడుకు వస్తుండగా గాలివీడు నుంచి పులివెందులకు వెళ్తున్న బొలెరోను నూలివీడు గ్రామం సమీపంలో ఢీ కొంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


‘ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోండి’

రాయచోటి అర్బన్ : మదనపల్లె పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు డీఆర్‌ఓకు విన్నవించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో ఆయన డీఆర్‌ఓకు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్వహణకు 7వ తరగతి వరకే అనుమతులు ఉన్నప్పటికీ 10 వరతగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పాఠశాల గుర్తింపును రద్దు చేసి యాజమాన్యంపై ఛీటింగ్ కేసు నమోదు చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏఐఎస్ఎఫ్ నేతలు నారాయణ,మణి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీపై జేసీకి ఐఎఫ్ఎస్ నేతల ఫిర్యాదు

జిల్లా విద్యాశాఖ అధికారి సీసీగా పనిచేస్తున్న హబీబ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఐఎఫ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్ జిల్లా జేసీ ఫర్మాన్ అహమ్మద్‌కు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై డీఈఓకు ఎవరు ఫిర్యాదు చేసినా వెంటనే సీసీ సదరు యాజమాన్యాలను సమాచారమిచ్చి అప్రమత్తం చేస్తున్నాడని పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రైవేటు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్న సీసీని విధుల నుంచి తొలగించాలంటూ వారు జేసీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ నేతలు శివతేజ, భానుప్రకాష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట



భూమిపూజలో పాల్గొన్న విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు

సంబేపల్లె : రైతాంగానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవపట్ల గ్రామం బుడ్డారెడ్డిగారిపల్లె సమీపంలో రైతులకు సంబంధించి పంటల నిల్వ కేంద్రానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరంరెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ఏ పంటనైనా ధరలు లేని సమయంలో ఈ కేంద్రంలో నిల్వ చేసుకొని ధరలు వచ్చిన సమయంలో అమ్ముకోవచ్చునని తెలిపారు. ఈ భవనాన్ని దాదాపు రూ.15 లక్షల వ్యయంతో వెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు ఏపీఎం సంజీవరాజులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, ఎంపీడీఓ నరసింహులు, వెలుగు సిబ్బంది, గుత్తేదారులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

రైల్వేకోడూరు అర్బన్ : గ్రంథాలయ వేసవి శిబిరాలలో భాగంగా స్థానిక గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలను విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రమణ్యం శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిబిరాలు విద్యార్థులకు తమలోని మేధాశక్తిని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

రైతులకు సబ్సిడీ విత్తనకాయల పంపిణీ




విత్తనకాయలను అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మిరెడ్డి

చిన్నమండెం : ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేసే వేరుశనగ విత్తనకాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి గీత పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లె రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ లక్ష్మిరెడ్డితో కలిసి విత్తనకాయలను పంపిణీ చేశారు.

వీరబల్లె (రాయచోటి టౌన్) : ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దిగువ అబ్బవరం సర్పంచ్ ప్రభావతమ్మ రైతులకు సూచించారు. మట్లి గ్రామంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ నాగార్జునాచారి పాల్గొన్నారు. సోమవారం సచివాలయం వద్ద రైతులకు విత్తనకాయలను పంపిణీ చేశారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా శివశంకర్‌రెడ్డి



ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్‌గా శివశంకర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ రేఖ రాయచోటి మోడల్ స్కూల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశం కొరకు ఈనెల 11వ తేదీ ఆదివారం ప్రవేశ పరీక్ష ఉంటుందని, విద్యార్థులు 7వ తేదీ పాఠశాలకు వచ్చి హాల్ టికెట్లు పొందాలని ఆయన తెలియజేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని, ఈనెల 7వ తేదీలోపు పూర్తి చేసిన దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు మురళీ నాయక్, సోమశేఖర్ నాయక్, ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శం వలంటీర్ వ్యవస్థ

ఓబులవారిపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంగంపేట సర్పంచ్ మినుగు సుధాకర్, ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మంగంపేట సచివాలయంలో వలంటీర్‌లకు వందనం కార్యక్రమన్ని నిర్వహించారు. వలంటీర్‌లను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ విజయారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నీ చేస్తున్నాం.. మరోసారి ఆశీర్వదించండి

- వెలిగల్లులో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి
- నూతనంగా నిర్మించిన సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్, ఆర్బీకేలను ప్రారంభించిన గడికోట



లబ్ధిదారుకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను కోరారు. సోమవారం గాలివీడు మండలం వైఎస్సార్ వెలిగల్లులో గ్రామ సచివాలయం, రైతు భరోసా, హెల్త్ క్లినిక్‌లను మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ వెలిగల్లు సుగాలితాండ, ఇందుకూరుపల్లెలోని గడప గడప తిరిగి సంక్షేమ బావుటాను లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్ వెలిగల్లులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికి నవరత్నాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మరో సారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ నాలుగు సంవత్సరాలలో 98శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. అవినీతికి తావులేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మం వద్దకే వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ఇంటి వద్దకు వచ్చి ప్రభుత్వం చేసిన మంచిని చెప్పిన దాఖలాలు లేవన్నారు. ఇది ఒక్క వైఎస్సార్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందన్నారు. స్థానికంగా గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

వైద్యం రంగంలో విప్లవాత్మక మార్పులు

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం, వైద్యం, సచివాలయం వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. 2500 జనాభాకు వైఎస్సార్ విలేజ్ క్లీనిక్, వ్యవసాయానికి రైతు భరోసా కేంద్రం, గ్రామాల్లో ప్రజల సేవకు గ్రామ, వార్డు సచివాలయాలను తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్‌మోద్దీన్, మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, ఎంపీటీసీలు షాన్‌వాజ్, చంద్రప్రకాష్‌రెడ్డి, చిన్నరెడ్డి, సర్పంచ్‌లు చెన్నకేశవరెడ్డి, నసీబ్, వైఎస్సార్ యూత్ కన్వీనర్ రమణారెడ్డి, సచివాలయం కన్వీనర్లు రమణారెడ్డి, మనోహర్‌రెడ్డి, డీలర్ నాగేశ్వరమ్మ, శాంతమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు విశ్వనాథరెడ్డి, మైనార్టీ నాయకులు కలీం, అబూబకర్, శంకర్‌నాయక్, మల్లేశ్‌నాయక్, షేకే నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : నృత్య ప్రదర్శనలో విశేష ప్రదర్శనతో రాణించిన విద్యార్థినులు హేమశ్రీ, సరని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సోమవారం అభినందించారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో నిర్వహించిన నృత్య ప్రదర్శన వీరికి మొదటి బహుమతితో పాటు కళా ప్రతిభా అవార్డు వరించింది. ఈ సందర్భంగా వీరిని సత్కరించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.